

# మైక్రోఫైనాన్స్ పల్స్

సంచిక 10 – నవంబర్ 2021

# విశ్లేషణ అధికారులు

## ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల
వైస్ ప్రెసిడెంట్  - అనలిటిక్స్
kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
shruti.joshi@equifax.com

వందనా పాంచాల్
సీనియర్ ఎగ్జిక్యూటివ్ - అనలిటిక్స్
vandana.panchal@equifax.com

## సిడ్బి

కైలాష్ చందర్ భాను
చీఫ్ జనరల్ మేనేజర్ - ఈఆర్‌డివి
erdav@sidbi.in

రంగదాస్ ప్రభావతి
డెప్యూటీ జనరల్ మేనేజర్ – ఈఆర్‌డివి
erdav@sidbi.in

రమేష్ కుమార్
అసిస్టెంట్ మేనేజర్ - ఈఆర్‌డివి
rameshk@sidbi.in

# విషయ సూచిక


| | |
|---|---|
| కార్యనిర్వాహక సారాంశం | 03 |
| సంక్షిప్తాలు & పదకోశం | 04 |
| మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం | 05 |
| రుణ పంపిణీ పోకడలు | 08 |
| పరిరంగం రిస్క్ ప్రొఫైల్ | 12 |
| భౌగోళిక అవగాహన | 14 |
| రుణదాతల పంపిణీ | 17 |
| సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం: ఒడిషా | 20 |
| ఆకాంక్ష జిల్లాలు | 25 |

# కార్యనిర్వాహక సారాంశం

మైక్రో ఫైనాన్స్ కార్యకలపాలు 1990 ల ప్రారంభంలో ప్రముఖ్యతని సంతరించుకున్నాయి మరియు గత కొన్ని సంవత్సరాలుగా అసాధారణ వృద్ధిని సాధించాయి. మైక్రో ఫైనాన్స్ పల్స్ 10 వ సంచిక జున్ 30, 2021 నాటికి సమర్పించబడిన డాటా ఆధారంగా మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ వృద్ధిని కవర్ చేసింది.

జున్ 30, 2021 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 222, 060 కోట్ల దగ్గిర నిలవగా, ఇందులో బ్యాంకులు మరియు NBFC-MFI లు 75 శాతం కంటే ఎక్కువ సహకారం అందించాయి. మార్చి 2021 తో పోలిస్తే జున్ 2021 లో పోర్ట్ ఫోలియో బకాయిలు 11 శాతం తగ్గాయి. లాభాపేక్ష లేని MFI లు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో జున్ 2020 తో పోలిస్తే జున్ 2021 నాటికి 11 శాతం వృద్ధిని చూపించాయి మరియు బ్యాంకులు 4 శాతం వృద్ధితో తరువాత స్థానంలో నిలిచాయి.

మహమ్మారి యొక్క రెండవ తరంగం కారణంగా త్రైమాసికం AMJ'21 లో రుణ పంపిణీలు ప్రభావితమయ్యాయి. అయినప్పటికీ ఈ ప్రభావం త్రైమాసికం AMJ'20 లో ఉన్నంత తీవ్రంగా లేదు. AMJ'20 తో పోలిస్తే AMJ'21 లో మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ రూ. 25,808 కోట్లు రుణ వితరణ చేసి సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో 300 శాతం వృద్ధిని చూపించింది మరియు వాల్యూమ్ పరంగా 209 శాతం వృద్ధిని చూపించింది.

మార్చి 2021 నాటికి 13.59 శాతం ఉన్న 1- 179 రోజుల రుణ బకాయిలు జున్ 2021 నాటికి 31.44 శాతం వరకు పెరిగాయి. 30+ రోజుల రుణ బకాయిలు మరియు 90+ రోజుల రుణ బకాయిలు NBFC-MFI లలో, NBFC లలో మరియు లాభాపేక్ష లేని MFI ల లో పరి రంగం లో రుణ బకాయిలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.

జున్ 30, 2021 నాటికి పశ్చిమ బెంగాల్, తమిళనాడు, బీహార్, కర్ణాటక మరియు ఉత్తరప్రదేశ్ టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచాయి. పశ్చిమ బెంగాల్ రూ.31,024 కోట్ల పోర్ట్ ఫోలియో బకాయిలతో అగ్రగామిగా నిలిచింది మరియు పశ్చిమ బెంగాల్ లో 90+ రోజుల రుణ బకాయిలు 5.15 శాతం వద్ద పరిశ్రమ రుణ బకాయిల కన్నా ఎక్కువగా నిలిచింది.

ఈ నివేదిక ఒడిష యొక్క సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ని కవర్ చేసింది. జున్ 30 2021 నాటికి ఒడిష పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 13,096 కోట్ల దగ్గిర నిలిచాయి. ఈ పోర్ట్ ఫోలియో బకాయిలలో బ్యాంకులు మరియు NBFC-MFI ల మార్కెట్ వాటా 85 శాతం దగ్గిర నిలిచింది. త్రైమాసికం AMJ' 21 లో ఒడిష రాష్ట్రం యొక్క రుణ పంపిణీ రూ.2127 కోట్ల దగ్గిర నిలిచింది. ఇందులో అత్యధిక సహకారం బ్యాంకుల నుండి అందింది. ఒడిష రాష్ట్రంలో 30+ మరియు 90+ రోజుల రుణ బకాయిలు మొత్తాల పరిశ్రమ రుణ బకాయిల కన్నా తక్కువగా నిలిచింది.

ఈ నివేదిక రుణాల సంఖ్య ప్రకారం రుణ గ్రహీత పంపిణీల విశ్లేషణ కూడా అందిస్తోంది. 42 శాతం కస్టమర్లు 3 లేదా 3 కన్నా ఎక్కువ రుణాలను కలిగి ఉన్నారు. అత్యధిక రుణ గ్రహీతలు బ్యాంకులు మరియు NBFC ల పరిధిలోకి వస్తారు. 66 శాతం రుణ గ్రహీతలు 10 వేల నుండి 50 వేల పోర్ట్ ఫోలియో బకాయిల బకెట్లో ఉన్నారు. 15 శాతం రుణ గ్రహీతలు 50 వేల కన్నా ఎక్కువ పోర్ట్ ఫోలియో బకాయిలు కలిగి ఉన్నారు.

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు

  Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ

* Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు

- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- Aspirational Districts (AD) – Districts (currently 117 no.) identified by NITI Ayog, GoI, in January 2018, for improvement to enhance Human Development Index, in turn, based on composite indicators like Health & Nutrition, Education, Agriculture & Water Resources, Financial Inclusion, Skill Development and Basic Infrastructure - యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది.

- 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30 + రుణ అపరాధం = 30-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90 + రుణ అపరాధం = 90-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు


- AMJ’20 =ఏప్రిల్ 2020 నుండి జూన్ 2020
- JAS’20 = జులై 2020 నుండి సెప్టెంబర్, 2020
- OND’20 = అక్టోబర్ 2020 నుండి డిసెంబర్ 2020
- JFM’21 = జనవరి 2021 నుండి మార్చి 2021
- AFJ’21 = ఏప్రిల్ 2021 నుండి జూన్ 2021



# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

# మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ సమగ్ర అవలోకనం – జూన్ 30, 2021 నాటికి

| 30 జూన్ 2021 | BANKS | SFBs | NBFC-MFIs | NBFCs | Not for profit MFIs | Total Industry |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 25,248 | 12,630 | 23,466 | 6,604 | 793 | 68,741 |
| ప్రత్యక్ష రుణాలు ('000) | 37,204 | 15,630 | 34,846 | 7,162 | 1,021 | 95,863 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో) | 95,674 | 35,345 | 72,856 | 16,140 | 2,045 | 222,060 |
| Disbursed Amount (`crore ) AMJ’21 | 14,763 | 3,402 | 6,073 | 1,131 | 439 | 25,808 |
| AverageTicket Size (`) AMJ’21 | 35,609 | 38,724 | 35,356 | 41,048 | 34,007 | 36,112 |
| 30+ రుణ అపరాధాలు (POS) | 17.15% | 22.95% | 10.67% | 14.30% | 3.26% | 16.54% |
| 90+ రుణ అపరాధాలు (POS) | 3.17% | 3.22% | 1.97% | 3.00% | 0.87% | 3.01% |




- జూన్ 30, 2021 నాటికి MFI పరిశ్రమ యొక్క పోర్ట్ఫోలియో బకాయిలు రూ.222,060 కోట్ల దగ్గర నిలిచాయి. బ్యాంకులు మరియు NBFC-MFIలు ఈ బకాయిలలో 75 శాతం కంటే ఎక్కువ సహకారం అందించాయి.
- త్రైమాసికం ఏప్రిల్ నుండి జూన్, 2021 సమయంలో పంపిణీ మొత్తం రూ.25,808 కోట్ల దగ్గర నిలిచింది, ఇందులో బ్యాంకులు 57 శాతం పంపిణీ అందించడం ద్వారా అగ్రగామిగా నిలబడగా, 24 శాతంతో అత్యధికంగా పంపిణీ అందించి NBFC-MFIలు రుణదాతలందరిలో రెండవ స్థానంలో నిలిచాయి. NBFCల సగటు టికెట్ పరిమాణం రుణదాతలందరిలో అత్యధికంగా నిలవడమే కాకుండా ఇది పరిశ్రమ మొత్తంలో సగటు టికెట్ పరిమాణం కంటే కూడా ఎక్కువ.
- పరిశ్రమలో రుణ అపరధంతో పోలిస్తే NBFC-MFIలు, NBFC మరియు లాభాపేక్ష లేని MFIల యొక్క 30+ మరియు 90+ రుణ అపరాధం తక్కువగా నిలిచింది.


గమనిక: MFI విభాగంలో ~ 6 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ఉన్నారు. వినియోగదారులు బ్యాంకులలో, చిన్న విత్తీయ బ్యాంకులలో , నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలతో, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలతో, మరియు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలతో [illegible] సంబంధాల వల్ల కస్టమర్ల యొక్క ప్రత్యేకమైన సంఖ్యలో తేడా వచ్చింది

# మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ సమగ్ర అవలోకనం

పోర్టఫోలియో బకాయిలు (కోట్లలో)

| వివరాలు | జూన్'20 | సెప్టెంబర్'20 | డిసెంబర్'20 | మార్చ్'21 | జూన్'21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 91,920 | 93,409 | 96,683 | 109,867 | 95,674 |
| SFBs | 39,225 | 42,682 | 38,109 | 38,903 | 35,345 |
| NBFC-MFIs | 71,342 | 70,142 | 73,166 | 79,420 | 72,856 |
| NBFCs | 19,875 | 19,838 | 18,988 | 18,992 | 16,140 |
| లాభాపేక్ష లేని MFIs | 1,842 | 1,772 | 1,872 | 2,095 | 2,045 |
| పరిశ్రమ మొత్తం | 224,204 | 227,843 | 228,818 | 249,277 | 222,060 |
| త్రత్రై పై త్రై వృద్ధి | - | 2% | 0% | 9% | -11% |

**రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు**




- మార్చ్ 2021 పై జూన్ 2021లో పోర్ట్‌ఫోలియో బకాయిలు 11 శాతం తగ్గాయి.
- లాభాపేక్ష లేని MFIలు జూన్ 2020 నుండి జూన్ 2021 వరకు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో 11 శాతం సాధించగా, బ్యాంకులు 4 శాతం వృద్ధిని సాధించాయి.




# పంపిణీ పోకడలు

# సంస్థ వారీగా రుణ పంపిణీ పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| రుణదాత రకం | AMJ'20 | JAS'20 | OND'20 | JFM'21 | AMJ'21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 14 | 47 | 102 | 113 | 41 |
| SFBs | 5 | 12 | 20 | 31 | 9 |
| NBFC-MFIs | 2 | 33 | 65 | 80 | 17 |
| NBFC | - | 5 | 8 | 11 | 3 |
| లాభాపేక్ష లేని MFIs | 2 | 2 | 2 | 3 | 1 |
| పరిశ్రమ మొత్తం | 23 | 99 | 197 | 238 | 71 |

## రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు





- AMJ'21 త్రైమాసికంలో పంపిణీలు రూ. 25,808 కోట్ల దగ్గర నిలిచాయి. ఈ AMJ'21పంపిణీ సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో AMJ'20 పై విలువ పరంగా 300 శాతం వృద్ధిని చూపించగ, వాల్యూమ్ పరంగా 209 శాతం వృద్ధిని చూపించయు.
- మహమ్మారి యొక్క రెండవ తరంగం కారణంగా AMJ'21 త్రైమాసికంలో చెల్లింపులు ప్రభావితమయ్యాయి. కాని ఇది AMJ'20 త్రైమాసికం లో ఉన్న తీవ్రత కన్నా తక్కువగానే నిలిచింది.
- పంపిణీ చేయబడిన మొత్తానికి అత్యధిక సహకారం బ్యాంకుల నుండి, బ్యాంకుల తరువాత NBFC-MFIల నుండి వచ్చింది.

# పరిరంగం టికెట్ పరిణామం పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| టికెట్ సైజ్ | AMJ'20 | JAS'20 | OND'20 | JFM'21 | AMJ'21 | Y-o-Y Growth Rate % |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 2 | 4 | 34 | 19 | 8 | 300% |
| 10K -20K | 10 | 15 | 20 | 19 | 7 | -30% |
| 20K -30K | 2 | 19 | 33 | 40 | 12 | 500% |
| 30K -40K | 3 | 24 | 44 | 60 | 17 | 467% |
| 40K -50K | 2 | 18 | 29 | 38 | 11 | 450% |
| 50K -60K | 2 | 10 | 18 | 28 | 8 | 300% |
| 60K | 2 | 9 | 19 | 34 | 8 | 300% |
| మొత్తం | 23 | 99 | 197 | 238 | 71 | 209% |
| Q-O-Q loan disbursal growth | - | 330% | 99% | 21% | -70% | - |
| All india ATS (`) | 28,578 | 35,501 | 33,193 | 39,556 | 36,112 | - |
| Q-O-Q loan ATS growth rate % | - | 24% | -7% | 19% | -9% | - |




- 30 వేల నుండి 40 వేల టికెట్ సైజు కేటగిరీలో అత్యధిక సంఖ్యలో రుణాలు పంపిణీ చేయబడ్డాయి.
- AMJ'21 సమయంలో రెండవ కోవిడ్ వేవ్ పరిశ్రమను తాకింది. త్రైమాసికం AMJ'21 సమయంలో సోర్స్ చేయబడిన రుణాలు త్రైమాసికం JFM'21 సమయంలో సోర్స్ చేయబడిన రుణాలలో 30 శాతం దగ్గర మాత్రమే నిలిచాయి.
- సగటు టికెట్ పరిణామం కూడా త్రైమాసికం JFM' 21లో రూ. 39,556 దగ్గర నుండి త్రైమాసికం AMJ'21లో రూ. 36,112కి దిగజారింది.





# పరిరంగం రిస్క్ ప్రొఫైల్

# రుణ అపరాధ ధోరణులు

DPD ప్రకారం రుణ అపరాధాలు

| త్రైమాసికం er | 1-29 days past due | 30-59 days past due | 60-89 days past due | 90-179days past due | 1-179days past due |
|---|---|---|---|---|---|
| జూన్'20 | 1.30% | 1.03% | 0.43% | 0.43% | 3.19% |
| సెప్టెంబర్'20 | 15.35% | 3.47% | 0.39% | 0.63% | 19.84% |
| డిసెంబర్'20 | 7.50% | 4.73% | 3.49% | 4.96% | 20.68% |
| మార్చి'21 | 4.55% | 2.90% | 2.01% | 4.12% | 13.58% |
| జూన్'21 | 14.90% | 10.14% | 3.38% | 3.01% | 31.43% |

DPD ప్రకారం రుణ అపరాధాలు





- మార్చి, 2021 లో 1-179 రోజులు బకాయిలు ఉన్న రుణాలు 13.59 శాతం దగ్గర నిలవగా, జూన్, 2021 లో 1-179 రోజుల బకాయిలు ఉన్న రుణాలు 31.44 శాతానికి పెరిగాయి.
- మార్చి, 2021 తో పోలిస్తే, 90-179 రోజులు ఉన్న రుణ అపరాధాలు తప్పించి, మిగిలిన అన్ని dpd బక్కెట్లలో రుణ అపరాధాలు జూన్, 2021 లో పెరిగాయి

గమనిక - పోర్ట్‌ఫోలియో బాకీలు ఆధారం పైన రుణ అపరాధాలు లెక్కించబడ్డాయి



# భౌగోళిక వ్యాప్తి


## రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రయాణం ప్రకారం జూన్ 30 2021 నాటికి పోర్ట్ ఫోలియో బకాయిలు




- ఈ మ్యాప్ సాధారణీకరణ దృష్టాంతం కొరకు మాత్రమే తయారుచేయ బడినది. ఇది ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. గమనిక: ఈ గ్రాఫ్ జూన్ 2021 నాటికి, సంస్థలు సమర్పించిన డేటా / సమాచారం పై ఆధారపడి తయారు చేయ బడింది
- 30 జూన్ 2021 నాటికి వెస్ట్ బెంగాల్ రూ. 31,024 కోట్ల పోర్ట్ ఫోలియో బకాయిలతో మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 14 శాతం సహకారం అందించి అగ్రగామిగా నిలిచింది
- టాప్ 10 రాష్ట్రాలు పోర్ట్ ఫోలియో బకాయులలో 80 శాతం కంటే ఎక్కువ సహకారం అందించాయి.


పశ్చిమ బెంగాల్, తమిళనాడు, బీహార్, కర్ణాటక మరియు ఉత్తరప్రదేశ్ 30 జూన్ 2021 నాటికి టాప్ 5 రాష్ట్రాలుగా నిలిచాయి

# జూన్ 30, 2021 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రాంతనం వారీగా 90+ రుణ అపరాధాలు




- ఈ మ్యాప్ సాధారణీకరణ దృష్టాంతం కొరకు మాత్రమే తయారుచేయ బడినది. ఇది ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. గమనిక: ఈ గ్రాఫ్ జూన్ 2021 నాటికి, సంస్థలు సమర్పించిన డేటా / సమాచారం పై ఆధారపడి తయారు చేయ బడింది

- జూన్ 2021 నాటికి పశ్చిమ బెంగాల్ లో 90+ రోజుల రుణ అప్రధాలు 5.15 శాతం దగ్గిర నిలిచింది. ఇది పరిశ్రమ రుణ అపరాధం కన్నా ఎక్కువ.
మిగిలిన టాప్ 4 రాష్ట్రాలలో జూన్ 2021 నాటికి పరిశ్రమ రుణ అపరాధం కన్నా 90+ రోజుల రుణ అపరాధం కింద పేర్కొన్న విధంగా తక్కువగా నిలిచింది.
తమిళనాడు – 2.62 శాతం
బీహార్ – 1.76 శాతం
కర్ణాటక – 1.83 శాతం
ఉత్తర ప్రదేశ్ – 1.08 శాతం




# రుణగ్రహీత పంపిణీ

EQUIFAX Powering the World with knowledge ™

# రుణాల సంఖ్య ప్రకారం రుణ గ్రహీతల పంపిణీ

రుణాల సంఖ్య ప్రకారం ప్రత్యక్ష రుణ దాతల పంపిణీ

| Lender Type | Customer with గ్రాహకుడు (వేలల్లో) | రెండు రుణాలు ఉన్న గ్రహకుడు (వేలల్లో ) | మూడు / మూడు కన్నా రుణాలు ఉన్న గ్రహకుడు (వేలల్లో) |
|---|---|---|---|
| బ్యాంకులు | 8,533 | 3,921 | 12,794 |
| ఎస్ ఎఫ్ బీలు | 4,992 | 2,842 | 4,796 |
| ఎన్బిఎఫ్సి – MFI | 3,889 | 1,579 | 1,136 |
| ఎన్ బి ఎఫ్ సి | 8,458 | 5,245 | 9,763 |
| లాభాపేక్ష లేని MFI లు | 316 | 153 | 324 |
| మొత్తం | 26,188 | 13,740 | 28,813 |





- 42 శాతం గ్రాహకులు 3 లేదా 3 కన్నా ఎక్కువ రుణాలు కలిగి ఉన్నారు
- బ్యాంకులు మరియు ఎన్ బి ఎఫ్ సి లు అతి ఎక్కువ రుణగ్రహీతలను కలిగి ఉన్నాయి

## పోర్టఫోలియో బకాయిల ప్రకారం రుణగ్రహీతల పంపిణీ

పోర్ట్ఫోలియో బకాయిల ప్రకారం ప్రత్యక్ష రుణ గ్రహీతల పంపిణీ

| రుణదాత రకం | పదివేల లోపు | 10 వేలు - 25 వేలు | 25 వేలు - 50 వేలు | 50 వేలు – 50 వేల పైన |
|---|---|---|---|---|
| బ్యాంకులు | 4,889 | 8,185 | 6,714 | 5,460 |
| ఎస్ ఎఫ్ బిలు | 2,184 | 4,338 | 4,855 | 1,254 |
| NBFC-MFI లు | 1,379 | 2,540 | 2,337 | 348 |
| NBFC లు | 4,355 | 8,115 | 7,778 | 3,218 |
| లాభాపేక్ష లేని MFI లు | 192 | 280 | 220 | 100 |
| మొత్తం | 12,999 | 23,458 | 21,904 | 10,380 |





- 66% రుణ గ్రహీతలు 10 వేల నుండి 50 వేల మధ్యలో ఉన్న పోర్ట్ ఫోలియో బకాయిల బకెట్లో ఉన్నారు
- రుణ గ్రహీతలలో 15 శాతం మందికి 50 వేల కంటే ఎక్కువగా పోర్ట్ఫోలియో బకాయిలు ఉన్నాయి



# సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ – ఒడిష

# ఒడిష : రాష్ట వ్యూ

| జూన్ 30 2021 నాటికి ఒడిష వ్యూ | Banks | SFBs | NBFC MFIs | NBFCs | లాభాపేక్ష లేని MFIs | Industry |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు (వేలాల్లో) | 2,773 | 553 | 2,379 | 316 | 9 | 6,030 |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 5,880 | 1,169 | 5,285 | 748 | 14 | 13,096 |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో మార్కెట్ వాటా | 45% | 9% | 40% | 6% | 0% | - |
| పంపిణీ మొత్తం (కోట్లలో) - AMJ'21 | 1,340 | 117 | 597 | 72 | 1 | 2,127 |
| సగటు టికెట్ పరిమాణం (రూ) - AMJ'21 | 31,360 | 31,846 | 37,340 | 43,021 | 35,000 | 33,188 |
| 30+ రుణ అపరాధాలు (పోర్ట్ ఫోలియో బకాయిలు | 9.65% | 10.10% | 12.33% | 5.69% | 5.25% | 10.54% |
| 90+ రుణ అపరాధాలు (పోర్ట్ ఫోలియో బకాయిలు | 2.06% | 2.73% | 2.83% | 1.54% | 1.91% | 2.40% |





- జూన్ 30, 2021 నాటికి ఒడిష పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 13,096 కోట్ల దగ్గర నిలిచింది.
- మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 85 శాతం మార్కెట్ వాటా బ్యాంకులు మరియు NBFC-MFI ల ద్వారా వచ్చింది.
- త్రైమాసికం ఏప్రిల్ – జూన్, 2021 లో ఒడిష లో పంపిణీ చేసిన వితరణ సొమ్ము రూ. 2127 కోట్ల దగ్గర నిలిచింది మరియు ఇందులో అత్యధిక సహకారం బ్యాంకుల ద్వారా వచ్చింది.
- 30+ రోజులు మరియు 90+ రోజుల రుణ అపరాధం ఒడిష లో మొత్తం పరి రంగం రుణ అపరాధం కన్నా తక్కువగా నిలిచింది.
- 90+ రోజుల రుణ అపరాధం NBFC లలో అన్నీ రుణ దాతలలో తక్కువగా నిలిచింది మరియు ఒడిష లో 90+ రోజుల రుణ అపరాధంతో పోలిస్తే తక్కువగా నిలిచింది.

# ఒడిషా : సగటు టికెట్ పరిమాణం పోకడలు

సగటు టికెట్ పరిమాణం పోకడలు

| టికెట్ సైజ్ | AMJ'20 | JAS'20 | OND'20 | JFM'21 | AMJ'21 | Y-o-Y వృద్ధి రేటు |
|---|---|---|---|---|---|---|
| బ్యాంకులు లు కులు | 23,801 | 32,555 | 24,430 | 32,351 | 31,360 | 32% |
| SFBs | 36,113 | 29,472 | 32,570 | 30,029 | 31,846 | -12% |
| NBFC-MFIs | 37,991 | 34,814 | 32,603 | 33,818 | 37,340 | -2% |
| NBFCs | 20,570 | 37,604 | 41,355 | 41,982 | 43,021 | 109% |
| లాభాపేక్ష లేని MFI | 16,875 | 29,959 | 31,064 | 29,893 | 35,000 | 107% |
| ఒడిషా | 25,634 | 33,598 | 28,070 | 32,995 | 33,188 | 29% |


ఒడిషా: సగటు టికెట్ పరిమాణం పోకడలు




- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో త్రైమాసికం AMJ'20 పై AMJ'21 లో ఒడిషా మొత్తం సగటు టికెట్ పరిమాణంలో 29 శాతం వృద్ధిని సాధించింది.
- ఒడిషా లో NBFCల సగటు టికెట్ పరిమాణం అత్యధికంగా నిలిచింది మరియు NBFC-MFI లు తరువాత స్థానంలో నిలిచాయి.
- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో త్రైమాసికం AMJ'20 పై AMJ'21 లో NBFCలు అత్యధిక వృద్ధిని సాధించగా దాని తరువాత స్థానంలో 107 శాతం వృద్ధితో NBFC-MFI లు నిలిచాయి.

# ఒడిష : పోర్ట్ ఫోలియో పోకడలు


| వివరాలు | జూన్ '20 | సెప్టెంబర్ '20 | డిశెంబర్ '20 | మార్చి'21 | జూన్ '21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 5,433 | 5,280 | 5,403 | 6,242 | 5,880 |
| SFBs | 1,120 | 1,153 | 1,179 | 1,283 | 1,169 |
| NBFC-MFIs | 5,125 | 5,342 | 5,617 | 5,793 | 5,285 |
| NBFCs | 752 | 771 | 801 | 840 | 748 |
| లాభాపేక్ష లేని MFI లు | 16 | 11 | 28 | 20 | 14 |
| ఒడిష | 12,446 | 12,557 | 13,028 | 14,178 | 13,096 |
| Q-o-Qవృద్ధి రేటు % | - | 1% | 4% | 9% | -8% |




- జూన్ 2020 పై జూన్ 2021 లో పోర్ట్ ఫోలియో బకాయిలలో ఒడిష 5 శాతం వృద్ధిని సాధించింది.
- అన్నీ త్రైమాసికల్లో పోర్ట్ ఫోలియో బకాయిలలో బ్యాంకులు 40 శాతం కన్నా ఎక్కువ సహకారం అందించి అగ్ర స్థానంలో నిలిచాయి.

## ఒడిష – 90+ రోజుల రుణ అపరాధం పోకడలు

| రుణదాత రకం | జూన్ 20 | సెప్టెంబర్'20 | డిసెంబర్'20 | మార్చి '21 | జూన్'21 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 0.13% | 0.18% | 3.75% | 2.82% | 2.06% |
| SFBs | 0.51% | 0.12% | 5.46% | 3.18% | 2.73% |
| NBFC-MFIs | 0.73% | 0.89% | 9.49% | 3.12% | 2.83% |
| NBFCs | 0.33% | 0.09% | 2.48% | 3.81% | 1.54% |
| లాభాపేక్ష లేని MFI లు | 0.25% | 1.03% | 1.56% | 3.28% | 1.91% |
| ఒడిష | 0.42% | 0.47% | 6.30% | 3.03% | 2.40% |




- ఒడిష రాష్ట్రంలో 90+ రోజుల రుణ అపరాధాలు మార్చి, 2021 లో 3.03 శాతం నుండి జూన్ 2021 లో 2.40 శాతానికి తగ్గాయి.
- మార్చి, 2021 పై జూన్ 2021 లో 90+ రోజుల రుణ అపరాధాలు అన్నీ రుణ దాతల వర్గాలలో తగ్గాయి.
- బ్యాంకులు, NBFCలు, మరియు లాభాపేక్ష లేని MFIలు వారి రుణ అపరాధాలని బాగా నిర్వహించాయి. వారి 90+ రోజుల రుణ అపరాధం ఒడిష రాష్ట్రం రుణ అపరాధం కన్నా తక్కువగా నిలిచింది.

Delinquencies calculated basis POS





# ఆకాంక్ష జిల్లాలు

Powering the World with knowledge ™

# ఆకాంక్ష జిల్లాలు– జూన్, 2021 పర్యావలోకనం

| Aspirational Districts GrowthParticulars | December 2017 | June 2021 | Growth |
|---|---|---|---|
| Active Customer Penetration ('000) | 4,155 | 8,143 | 96% |
| Disbursement Amount (`crore) | 14,374* | 30,582** | 113% |
| Active Loans ('000) | 6,925 | 12,730 | 84% |
| Portfolio Outstanding (`crore) | 11,175 | 28,737 | 157% |
| 30+ Delinquency | 1.54% | 11.80% | - |
| 90+ Delinquency | 0.75% | 2.36% | - |




- జూన్ 30, 2021 నాటికి ఆకాంక్ష జిల్లాల యొక్క పోర్ట్ ఫోలియో రూ. 28,737 కోట్ల దగ్గిర నిలిచింది. ఇందులో బ్యాంకుల వాటా 43 శయాతమ్ దగ్గిర నిలవగా NBFC-MFI ల వాటా 36 శాతం దగ్గిర నిలిచింది.
- 90+ రోజుల రుణ అపరాధలలో NBFC-MFIలు అత్యధికంగా స్థానంలో నిలవగా, SFB లు మరియు బ్యాంకులు తరువాత స్థానంలో నిలిచాయి.
- డిసెంబర్, 2017 పై జూన్, 2021 లో పోర్ట్ ఫోలియో బకాయిలు 157 శాతం పెరగగా, రుణ వితరణ సొమ్ము 113 శాతం పెరగింది.

*వితరణ జనవరి, 2017 నుండి డిసెంబర్ 2017 వరకు

** వితరణ జులై 2020 నుండి జూన్ 2021 వరకు

రుణ అపరాధం పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారం పై లెక్కించబడినవి

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత ఎన్నో సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది

## మైక్రో ఫైనాన్స్ లో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి 31, 2021 నాటికి బ్యాంక్ అనేక MFI లకు రూ. 20568 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఈ సహాయం సుమారు 4 కోట్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకి ప్రయోజనం అందించింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లెయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించేడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగమ నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం. ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్‌లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది

## నిరాకరణ


మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.


గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.

Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## సంప్రదింపు వివరాలు

ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్ అంధేరి ఘటకోపర లింకు రోడ్డు,
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093

టోల్ ఫ్రీ నం. 1800 2093247

**ecissupport@equifax.com**

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్వావలంబన భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్

బాంద్రా (ఈస్ట్)

ముంబై - 400 051 మహారాష్ట్ర

టోల్ ఫ్రీ నం. : 1800 226753 www.sidbi.in/en

Copyright © 2021, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.